బాసర : పల్లకీని ఊరేగిస్తున్న భక్తులు

నిర్మల్‌అర్బన్ : పూజలు చేస్తున్న భక్తులు

సారంగాపూర్ : పూజల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా దత్త జయంతి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 26 : గండి రామన్న దత్తసాయి ఆలయంలో దత్త జయంతిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5.30 నిమిషాలకు మంగళస్నానం, పాలాభిషేకం, అర్చన, పూజా కార్యక్రమాలు, సాయినామం, 12 గంటలకు హారతి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్మల్‌తోపాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్టీ చైర్మన్ లక్కాడి జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాట్లు చేపట్టారు.

నిర్మల్‌టౌన్ : పూజలు చేస్తున్న భక్తులు

నిర్మల్ టౌన్, డిసెంబర్ 26 : నిర్మల్‌లోని దత్తాత్రేయ నగర్, మంజులాపూర్ కాలనీలో దత్తసాయి ఆలయాల్లో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్, డిసెంబర్ 26 : మండలంలోని ప్యారమూర్ గ్రామంలో వారం రోజులుగా నుంచి ప్రారంభమైన దత్తజయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దత్తజయంతి ఉత్సవాలకు గోవా, మహారాష్ట్ర రాష్ట్రాలతో పాటు నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి భక్తులు వచ్చారు. సాయంత్రం గ్రామంలో సాయిపల్లకీ ఊరేగింపు చేపట్టారు. జడ్పీటీసీ సభ్యుడు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

భైంసాలో..

భైంసా, డిసెంబర్ 26 : భైంసాలోని సాయి బాబా ఆలయంలో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకీలో ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

భైంసా మండలంలో..

భైంసాటౌన్, డిసెంబర్ 26 : మండలంలోని దత్తాత్రేయ మందిరాల్లో మంగళవారం దత్త జయంతిని ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు చేరుకొని పూజలు చేశారు.

కుంటాలలో..

కుంటాల, డిసెంబర్, 26 : మండలంలోని కల్లూరు దత్త సాయి మందిరంలో తొమ్మిది రోజులుగా దత్త జయంత్యుత్సవాలు వైభవంగా జరిగాయి. మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్నారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కల్లూర్, లింబా (కే), లింబా (బీ) గ్రామాల్లో గల దత్తాత్రేయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

ముధోల్‌లో..

ముధోల్, డిసెంబర్ 26 : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవుని చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

సోన్‌లో..

సోన్, డిసెంబర్ 26 : సోన్ మండల కేంద్రంతో పాటు న్యూవెల్మల్, జాప్రాపూర్, మాదాపూర్, ముజ్గి, వెంగ్వాపేట్, మంజులాపూర్, తదితర గ్రామాల్లో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉదయం సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం పల్లకీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కుంటాల : కల్లూర్‌లో దత్త జయంతికి హాజరైన భక్తులు

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, డిసెంబర్ 26 : పలు ఆలయాల్లో ధనుర్మాసం ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి, వేంకటేశ్వర స్వామి, రేవోజిపేట సీతా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు వేకువ జామునే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.

బాసరలో..

బాసర, డిసెంబర్ 26 : బాసర అమ్మవారి క్షేత్రంలో దత్తజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో దత్తాత్రేయ స్వామి ఉత్సవ మూర్తిని ఊరే గించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

తానూర్‌లో..

తానూర్, డిసెంబర్ 26 : మండల కేంద్రంలో గల దత్తాత్రేయ ఆలయంలో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వారం రోజుల నుంచి కొనసాగుతున్న సప్తాహం ముగిసింది. గ్రామస్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పుజారి సచిన్ పాఠక్, సర్పంచ్ తాడేవార్ విఠల్, ఆలయ కమిటీ చైర్మన్ పంగి పండరి పాల్గొన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, డిసెంబర్ 25 : కుభీర్‌లోని శివ సాయి ఆలయం, బీసీ కాలనీలోని దత్త మందిరం, పాంగ్ర, గోడాపూర్‌లోని దత్త మందిరాల్లో , సొనారి, చాత, పల్సి, చొండి సాయి బాబా ఆలయాల్లో దత్త జయంతిని జరుపుకున్నారు. ప్రత్యేక పూజలు, దత్తనామ పారాయణం, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

భైంసా : దత్తజయంతిలో పాల్గొన్న భక్తులు

నూతన జీపీ భవనం ప్రారంభం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్, డిసెంబర్ 26 : వానల్‌పాడ్ గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నూతన పెన్షన్లు, ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ మాన్కుర్ పెద్ద రాజన్న, ఏఎంసీ చైర్మన్ రాజేశ్ బాబు, ఎంపీపీ కల్పన జాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, ఉప సర్పంచ్ ఈశ్వర్, గణేశ్ పాటిల్, రాంకుమార్, వెంకట్ రెడ్డి, రమేశ్, ముత్యం రెడ్డి పాల్గొన్నారు.

పంటలకు కరెంటు ఎప్పుడు ఇస్తరు..?

సబ్ స్టేషన్ ఎదుట ఆందోళ నలు చేస్తున్న కాలనీవాసులు

బాసర, డిసెంబర్ 26 : బాసరలోని రవీంద్రపూర్ కాలనీ వాసులు మంగళవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. తమ కాలనీకి సుమారు 15 ఇండ్లతో పాటు నాయగావ్ రోడ్డు మార్గంలో ఉన్న పంట పొలాలకు నెల రోజుల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిందని, ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ అధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. దీంతో విద్యుత్ అధికారులు తమ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళనకు మాజీ సర్పంచ్‌లు సతీశ్వర్‌రావు, మమ్మాయి రమేశ్, సీనియర్ నాయకులు ప్రతాప్‌రావ్, పుట్నాల సాయినాథ్ పటేల్, సీహెచ్ సాయినాథ్, శ్రీను యాదవ్, బిడ్డురు రమేశ్ మద్దతు పలికారు.

ఒకరి మృతి

భైంసాటౌన్, డిసెంబర్, 26: వానల్‌పాడ్ వద్ద సోమవారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ చక్రధర్ నిజామాబాద్ దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. అతడికి బైకు అదుపు తప్పడంతో తీవ్రగాయాలయ్యాయి.

సమష్టి కృషితోనే విజయం సాధ్యం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 26 : ప్రతి ఆటలో జట్టు సమష్టిగా కృషి చేస్తేనే విజయం సాధించవచ్చని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ సేట్టియంలో ఎన్ సీసీ (నిర్మల్ క్రికెట్ క్లబ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో రిజ్వాన్, సయ్యద్ అక్తర్, సందీప్, సత్తర్, ఉమర్, అఖిబ్, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భైంసా, డిసెంబర్ 26 : భైంసాలోని వివేకానంద ఆవాసంలో వీర్ బాల్ దివస్ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దేవి మాట్లాడుతూ బాలల్లో ధైర్యసాహసాలు నింపేందుకే ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ సగ్గం రాజు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ గంగాధర్, ఆవాస అధ్యక్షుడు శైలేశ్ మాశెట్టి వార్, సభ్యులు శ్రీలత, అనిల్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ గంగాధర్, తదితరులు ఉన్నారు.

పిల్లలతో బాలల సంక్షేమ అధికారులు

ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు, నాయకులు

నర్సాపూర్(జీ), డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద నిర్మించిన హనుమాన్ ఆలయంలో మంగళవారం ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. 30న భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి కల్యాణం, డిసెంబర్ 31న జాతర నిర్వహిస్తామని సర్పంచ్ రాంరెడ్డి తెలిపారు. జడ్పీటీసీ చిన్న రామయ్య, భూమేశ్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, పండితులు నరహరి శర్మ, ఆలయ పూజారి గంగా ప్రసాద్, కొండ్ర రమేశ్, బర్కుంట నరేందర్, బర్కుంట గంగారాం, ఆయిటి మహేశ్, బొల్లి గంగా రాం, సట్ల శ్రీను, రాజారెడ్డి పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన వారికి సన్మానం

బాసర, డిసెంబరు 26 : బాసర జ్ఞాన సరస్వతీ అమ్మ వారి ఆలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సంజీవ్‌రావు సూపర్‌వైజర్, పరిచారికగా పని చేస్తున్న బాసర్‌కర్ హరీశ్‌కు అర్చకుడిగా పదోన్నతి లభించింది. దీంతో వీరిద్దరిని మంగళవారం ఆలయ ఏఈవో సుదర్శన్‌గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, అధికారులు సత్కరించారు.

కొత్త రేషన్ కార్డులు అందించాలి

పెంబి, డిసెంబర్ 26 : కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన తర్వాతే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఐఎంఎల్(న్యూడెమోక్రసీ) జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అన్ని పథకాలకు రేషన్ కార్డే ప్రమాణికమణి ప్రభుత్వం ప్రకటించడంతో చాలా మంది లబ్ధిదారులు నష్టపోతారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరగా కొత్త రేషన్ కార్డులను అందించి ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వినోద్, భీంరావ్, వంసంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం సరికాదు

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 26 : ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం సరికాదని శాంతినగర్ కాలనీకి చెందిన వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని, అవిశ్వాసం ప్రవేశపెట్టడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంకార్ శ్రీనివాస్, కతుల పురం గంగనర్సయ్య, గంగారాం,లాండెరి రమేశ్, అంకం నాగరాజు, సాడిగే రమణ, నర్సయ్య, కొమటిపెల్లి శేఖర్, సిరిగారపు రాజు, దాదే శ్రీకాంత్, మహేశ్, పింటూ, రాజేందర్ తదితరులున్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శన

నిర్మల్ టౌన్, డిసెంబర్ 26 : హైదరాబాద్‌లోని భారత ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి కళా ప్రదర్శనలో నిర్మల్‌కు చెందిన పలువురు కళాకారులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. గిన్నిస్‌బుక్ రికార్డులో చోటు సంపాదించేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేయగా నిర్మల్ పట్టణానికి చెందిన వంశీకృష్ణ మాధురి కూతురు మాన్వి పాల్గొన్నదని పేర్కొన్నారు.

నృత్య ప్రదర్శనలో చిన్నారి మాన్వి

ముగ్గురికి జైలు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 26 : మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డ ముగ్గురికి న్యాయ స్థానం జైలు శిక్షను విధించిందని ట్రాఫిక్ ఎస్ఐ రావుల దేవేందర్ తెలిపారు. ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎండీ అజీజ్ ఉర్ రహెమాన్ ఒకరికి ఒక రోజు, ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్షను విధిస్తూ తీర్పును వెల్లడించారు.

ఘన సన్మానం

భైంసా, డిసెంబర్ 26 : నిర్మల్ జిల్లా ఆర్ ఎంపీ, పీఎంపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అబ్దుల్లాపూర్ భైంసాకు చెందిన డాక్టర్ సాగర్‌ను మంగళవారం భైంసాలోని సంస్కార్ పాఠశాలలో ప్రైవేట్ స్కూల్స్ టీచర్స్ ఆధ్వర్యంలో సన్మానించారు. వేదం పాఠశాలల అధినేత శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

భైంసా, డిసెంబర్ 26 : భైంసాలోని శాస్త్రి నగర్‌లో పౌర్ణిమ సందర్భంగా ప్రజ్ఞ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ముధోల్ ప్రజ్ఞ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు భీంరావు వాగ్మారే, సురేశ్, ప్రసాద్, ప్రకాష్, పోతన్న, భుజంగ్ రావు, ప్రసంజిత్ ఆగ్రే, శంకర్ చంద్రే, తదితరులు ఉన్నారు.

మాస పౌర్ణమి పూజ

బాసర, డిసెంబర్ 26 : బాసర సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రతి పౌర్ణమి రోజు నిర్వహించి మాస పౌర్ణమి పూజ మంగళవారం నిర్వహించారు. చతుర్వేద సరస్వతీ మంత్ర సహిత చండీ హోమం, ఆలయ స్థానాచార్యులు, ప్రధానార్చకుల ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించారు.

పూజలు చేస్తున్న అర్చకులు

రేపటి నుంచి ప్రజా పాలన సభలు

పెంబి : మాట్లాడుతున్న ఎంపీడీవో సుధాకర్ రెడ్డి

నర్సాపూర్(జీ) : మాట్లాడుతున్న అధికారులు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 26 : ఆరు గ్యారెంటీల అమలు కోసం డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు సంబంధిత పథకాల అర్హుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తామని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. సభలను పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, డిసెంబర్ 26: ఈ నెల 28 నుంచి మున్సిపాలిటీలో ప్రజా పాలన వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం తెలిపారు. కౌన్సిలర్లు, నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించాలని కోరారు.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 26 : ప్రజా పాలన కార్యక్రమాన్ని సర్కారు చేపట్టిందని ఎంపీడీవో బాలె మల్లేశ్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ స్థాయి అధికారులచే సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ లింబాద్రి, ఎంపీవో చంద్రశేఖర్, ఏవో అసం రవి పాల్గొన్నారు.

తానూర్‌లో..

తానూర్, డిసెంబర్ 26 : ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు అన్ని గ్రామాల్లో జరిగే ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయలంలో ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ గంగయ్య, ఎంపీవో మోహన్‌సింగ్, ఏపీఎం నారాయణ్‌రెడ్డి, ఏపీవో గంగాధర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెంబిలో..

పెంబి, డిసెంబర్ 26 : పట్టణంలో 28వ తేదీ నుంచి ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్, డిసెంబర్ 26 : ప్రభుత్వం ఈ నెల 28 నుంచి జనవరి 3వ తేదీ వరకు నిర్వహించిన ప్రజా పాలనను విజయవంతం చేయాలని ఎంపీడీవో సురేశ్‌బాబు అధికారులకు సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. అధికారులు, తదితరులు ఉన్నారు.

సోన్‌లో..

సోన్, డిసెంబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోన్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 28 నుంచి పల్లె పాలన గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

మామడలో..

మామడ, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేశ్ మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ సర్పరాజ్ నవాజ్, ఎస్ఐ శ్రీకాంత్, ఏపీవో శివాజీ, ఏపీఎం అరుణ తదితరులు ఉన్నారు.

పెంబిలో..

పెంబి, డిసెంబర్ 26 : 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ లక్ష్మణ్, ఎస్ఐ రజినికాంత్, ఎంపీవో రత్నాకర్ రావు, ఏపీవో శేఖర్, ఎపీఎం గంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, డిసెంబర్ 26 : మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం కింద గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి తెలిపారు. పథకాలకు సంబంధించి దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరిస్తారని అధికారులు పేర్కొన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, డిసెంబర్ 26 : మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన గ్రామ సభలు గురువారం నుంచి ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి హన్మాండ్లు తెలిపారు.

నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జీ), డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ప్రజా పాలన అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ నుంచి ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీవో వనజ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రవీందర్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, ఏపీవో సుగుణ, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల కలశ శోభాయాత్ర

కుంటాల : అయోధ్య రాముని అక్షింతల కలశ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

ముధోల్, డిసెంబర్ 26 : మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం అయోధ్య అక్షింతల కలశాలతో శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు ప్రభుత్వ దవాఖాన నుంచి గ్రామ వీధుల్లో యువకులు, పెద్దలు, గ్రామస్తులు హిందూవాహిని కార్యకర్తలు ఊరేగింపు నిర్వహించారు. నాయకులు తాటివార్ రమేశ్, కోరి పోతన్న, సంగోళ్ల పోతన్న, సోమేశ్ పటేల్, దశరథ్, ఎంపీటీసీ భూమేశ్ ఉన్నారు.

కుంటాలలో..

కుంటాల, డిసెంబర్ 26 : శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో కుంటాలలో అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక శ్రీ ఉమామహేశ్వర ఆలయం నుంచి శోభాయాత్ర కొనసాగింది. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. సర్పంచ్ సమతా వెంకటేశ్, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు కొత్తకాపు నారాయణ, జక్కుల గజేందర్, తాటి శివ, భుజంగం గణపతి, భోగ లక్ష్మణ్, ఒడ్నం అనిల్, అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఘన సన్మానం

గంగాధర్‌ను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

నిర్మల్ టౌన్, డిసెంబర్ 26 : భైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న గంగాధర్‌కు ఇటీవల డాక్టరేట్ రావడంతో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సన్మానించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సరస్వతి, రఘునాథ్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులపై నిరంతర పోరాటం

నిర్మల్ టౌన్, డిసెంబర్ 26 : కార్మిక హక్కులపై నిరంతర పోరాటం నిర్వహిస్తామని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్ పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులకు ఎక్కడా అన్యాయం జరిగినా అక్కడ పోరా టం కొనసాగిస్తామని తెలిపారు. నాయకులు పద్మకుమారి, రమేశ్, గంగాధర్, అనంతదుర్గే, సమ్మయ్య, భీమేశ్, రమేశ్, విఠల్, దేవన్న, గోపన్న పాల్గొన్నారు.